
యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★
RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
ఎడిటర్ : వై.కనకరాజు
PUBLISHED FROM VISAKHAPATNAM
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
Website christavanaadu.weebly.com
₹ : 5
సంపుటి : 12 సంచిక : 4 2017 అక్టోబర్ 1-15 పేజీలు : 8
christavanaadu@gmail.com christavanadu@gmail.com christavanaadu1@yahoo.co.in facebook: christavanaadu
Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 Br Y L Ravi Raju : 9985656511 Br Y Dhana Raju : 9866113513
దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. / సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.
యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధనలు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.

జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్
ఇంగ్లీష్ ఆరాధన
సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు
ఆరాధన సమయము :
సా॥ 5గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
వివరములకు :
040-27624030
అందరికి ఆహ్వానము
అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.



## నమ్మదగిన దేవుడు


దేవుని గూర్చి లోకంలో అనేక తర్జన భర్జనలు వింటుంటాం. దేవుడెవరు? ఈ ప్రశ్నకు ఎవరికి తోచిన జవాబు వారు చెప్పుట కద్దు. ఆ మాత్రం ఈ మాత్రం గ్రంథ పరిశోధనలున్న వారు మాత్రం ఆయాగ్రంథాల్లోనున్న వాటినిబట్టి దేవుని తెలియజేస్తూంటారు. కొందరైతే అసలు దేవుని ఉనికే ప్రశ్నార్ధకం అంటారు. దేవుడున్నాడన్న నమ్మకం మాకు లేదంటారు మరికొందరు. ఇలా అనేక రకాలుగా దేవుని గురించి మనం వినగలం. అయితే మనకో భాగ్యముంది. అదేదనగా...దేవుని గూర్చి సంపూర్ణంగా తెలియజేయు గ్రంథం 'పరిశుద్ధ గ్రంథం' ను కలిగి ఉండుటయే! ఇది మన సంపూర్ణ విశ్వాసం. ఆయా తరాల్లోనున్న వారి మాటలను బట్టి నేడు ఎందరో పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవున్నెరుగుతున్నారు.



ప్రయత్నంలో ఉంది ఆనందం. ఫలితంలో కాదు.
**- డా.గరికపాటి నరసింహారావు**



తగ్గింపు మన మాటల్లోనే కాదు - జీవితంలో కనబడాలి.
**- చార్లెస్ పి.జాకబ్**
విజయవాడ.



పుట్టిన ప్రతీవాడు భూమి తన సొంతం అనుకుంటాడు.. కాని, ఎవడైనా ఈ భూమికే సొంతం.
**- పవన్ కళ్యాణ్**
'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమాలో



## వధువు కావలెను

క్రైస్తవ గవర్లకోమటి వధువు కావలెను
చదువు : SSC పాసై ఉండాలి
వివరములకు సంప్రదించండి : 9985366845



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్ 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి, గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!



మాస్టర్ స్వర్ణరాజ్ పాల్‌కు పుట్టినరోజు
(అక్టోబర్ 19)
శుభాకాంక్షలు
తెలంగాణలో సేవచేస్తున్న పాస్టర్ ఎ.ప్రేమ్ కుమార్ శివలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు మరియు 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు గారి మనుమడు అయిన మాస్టర్ స్వర్ణరాజ్ పాల్ పుట్టినరోజు సందర్భాన బాబుకు దీవెనలు, వారికి మా అభినందనలు **- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సేవకులు, విశ్వాసులు మరియు కుటుంబీకులు**

'హైందవ క్రైస్తవం' పుస్తకంపై హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్ వారితో జరిగిన

## చర్చలో రంజిత్ ఓఫీర్ ఓడారా?!



సెప్టెంబర్ 20వ, తేదీన హైద్రాబాద్‌లో ఓ టివి ఛానల్లో రంజిత్ ఓఫీర్ 'హైందవ క్రైస్తవం' పుస్తకంపై జరిపిన చర్చలో ఓడిపోలేదని ఈమధ్యే విడియో విడుదల చేసారు. దానిపై క్రైస్తవుల్లో ఒక్కొక్కరి స్పందన ఒక్కోలా ఉంది. వాటిపై స్పందిస్తూ సత్యాసత్యాలు తెలపాలని మమ్మల్ని ఎందరో కోరుతున్నారు. అందువల్ల 'క్రైస్తవనాడు'లో అందుకు సంబంధించిన వివరణలు వాక్యానుసారంగా ఇవ్వనున్నాం. చదవండి.. నిజానిజాలు ఎరగండి. మీ స్పందనా తెలిపేందుకు అవకాశం ఉంది. వీలున్నంతమట్టుకు ఆ వివరణ అక్టోబర్ 16-31 'క్రైస్తవనాడు' పేపర్లో పాఠకులు చదువగలరు.

- ఎడిటర్




## ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్


రుద్రవారి వీధి, విశాఖపట్నం - 1.
అందరూ ఆహ్వానితులే

**కృతజ్ఞతార్పణల పండుగ**
అక్టోబర్ 13,14 మరియు 15

**ఉజ్జీవ సభలు**
13,14 తేదీల్లో
సాయంత్రం 6గం॥ నుంచి
ప్రసంగీకులు :
పాస్టర్ శామ్యూల్ కర్మోజి

అక్టోబర్ 19 సండేస్కూల్ రిట్రీట్ అక్టోబర్ 21 స్త్రీల రిట్రీట్

# నమ్మదగిన దేవుడు



**(మొదటిపేజీ తరువాయి)** లోకంలో దేవుళ్ళుగా అనేకులు పరిగణింపబడుతున్నా... ఆయా దేవుండ్లనబడినవారిని పూజించు వారికి సహితం ఒక్కోసారి 'నమ్మదగిన దేవుడెవరు?' అన్న సందేహం వస్తుందన్న సంగతిని మనమూ అనేక సార్లు వింటుంటాం. దానికి జవాబు వారికెలా దొరుకుతుందో మనం ఎరగలేముగాని దానికి జవాబు మాత్రం పరిశుద్ధగ్రంథంగా ప్రపంచ వ్యాప్తంగా అత్యధికులచే కీర్తించబడుతున్న బైబిల్లో చదువగలం.

'నమ్మదగిన దేవుని' గూర్చి పరిశుద్ధ గ్రంథంలో గల వచనాన్ని ఓ సారి చదువుకుంటూ ముందుకెళ్దాం. పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన, ప్రకటించబడుతున్న దేవుడే నమ్మదగినవాడా అన్నదీ పరీక్షించి చూడాలిగా..!

**....కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును, వేయితరముల వరకు కృప చూపువాడును 'నమ్మదగిన దేవుడనియు' తన్ను ద్వేషించు వారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపజేయుటకు వానికి దండన విధించువాడనియు నీవు తెలిసికొనవలెను.** ★

మనకు ప్రకటింపబడిన.. మనమెరుగుతున్న దేవుడు, మనచే అనేకులకు ప్రకటింపబడుతున్న దేవుడు యెహోవా. ఆయనే తన ప్రజలకు తన్ను గూర్చి తెలియజేసుకున్న లేఖనాన్ని పైన చదివారు. ఆయన ఆజ్ఞలను అనుసరించాలి. వాటిని బట్టి నడవాలి. అలాంటి వారికి ఆయన వేయి తరాల వరకు కృప చూపుతానని పై లేఖనం ద్వారా వాగ్ధానం చేస్తున్నారు. ఆహా, దేవుడెంత మంచివాడు. ఎంత 'నమ్మదగిన దేవుడు'. వేయితరాల వరకు మన యెడల తన కృప చూపుతానన్న ఆయనకంటే మనం ఎవర్ని నమ్మగలం? ఆలోచించాలి. అట్టి 'నమ్మదగినదేవున్నే' మన బ్రతుకుకాలంలో అనేకులకు ప్రకటిస్తున్నాం. అందుకు 'సాక్ష్యంగా' పరిశుద్ధ గ్రంథం లోగల అనేక లేఖనాలను లోకానికి ఎత్తిచూపుతున్నాం. వివరిస్తూ ఆయనే 'నమ్మదగిన దేవుడని' ఘనంగా ప్రకటిస్తున్నాం.

పరిశుద్ధ గ్రంథంలో ప్రతి లేఖనం మనుష్యుల ఊహల్లోంచి పుట్టలేదని. అవి దేవుని అత్మవలన ఆయా కాలాల్లో ప్రవక్తల ద్వారా పలుకబడ్డాయని కూడా పరిశుద్ధ గ్రంథమే సాక్ష్యమిస్తుంది. అందుకు అనుగుణంగానే ఆయా లేఖనాలు మనుష్యుల సంగతులకు అతీతంగా కన్పడుతున్నాయి. మనుష్యుల ఊహలకు అందనంత ఎత్తున ఆయా లేఖనాలున్నాయి.

అందును బట్టి 'దేవునికి స్తోత్రం' చెల్లిస్తున్నా. పరిశుద్ధ గ్రంథంలో యెహోవాయే దేవుడని మనమనేక చోట్ల చదువగలం.

ఇంతకూ యెహోవా అంటే...? 'ఉన్నవాడని' పరిశుద్ధ గ్రంథమే చెబుతుంది. అంటే ఆయన అన్నింటి కంటే ముందే ఉన్నవాడని ఎరగాలి. సృష్టికి ముందే ఉన్నవాడు. నాశనం లేనివాడు. సదాకాలం ఉండువాడు. ఇదంతా దేవుని ఔన్నత్యాన్నే సూచిస్తుంది. కాని దేవుడంటే పరిశుద్ధ గ్రంథం స్పష్టంగా ఏం చెప్పిందో ఓ సారి చూద్దాం...

**ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, 'వాక్యము' దేవుడై యుండెను.** ★

చదివారుగా వాక్యము దేవుడని పరిశుద్ధ గ్రంథం ఖండితంగా చెప్పింది. కాబట్టి మనలో అనేకులు వాక్యములోనే దేవున్ని చూడగలుగు తున్నారు. అట్టివారే దేవునిచే ఘనపరచబడి మహిమ పరచబడు తున్నారు. అందుకు విరుద్ధంగా నేటి దినాల్లో ఎవరైనా ఓ రూపంలో దేవుడు మాకు కనబడ్డారని చెప్పినా, స్వరంతో మాట్లాడారని చెప్పినా అదంతా లేఖన వ్యతిరేకమే! ఆ విధంగా వారు లోకస్తులను మభ్యపెడుతున్నారని ఎరగాలి. అట్టివారు కొంతకాలం ప్రసిద్ధి చెందినా తుదకు శ్రమలపాలు కాగలరు. వారేకాదుగాని అట్టివారి కుటుంబం కూడా శ్రమనుపాలౌతుంది. వారిని అనుసరించే అనుయాయులు కూడా ఆలాగుననే శ్రమలపాలవక తప్పదు సుమా! అందుక్కారణం వారి లేఖన వ్యతిరేకతే. అది గ్రహించి అట్టి వారు దేవుని యెడల తనను తాను తగ్గించుకోవాలి. లేఖనానుకూలురుగా మారాలి. అలా మారితే వారు క్షమించబడగలరు. మీలో ఎవరైనా అలాంటి వారుంటే ఇది చదివినప్పటినుండైనా మారండి. మరింత తెల్సుకొనేందుకు సంప్రదించండి. మనం ఆశీర్వాదపాత్రులమగుటకే దేవునిచే పిలువబడ్డాం. ఏర్పాటుచేయబడ్డాం. దిన దినం వాక్యాన్నెరుగుతూ దేవునిలో బలపడాలి. లోకస్తులకు ఆశ్చర్యకరంగా కన్పిస్తూ చర్చలకు కారణభూతులమవాలి. ఈ విషయాన్ని ఈ లోకంలో ఉన్నంతకాలం మరువకండి. ఆ వాక్యమే దేవుడు. ఆ దేవుడే 'నమ్మదగినవాడు'.

కాబట్టి వాక్యాన్ని ప్రేమించండి. ప్రతిదినం చదివిన వాక్యాన్ని గ్రహించండి. అనేకులతో పంచుకోండి. మనచే చదువబడుతున్న వాక్యమే మన ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన వాక్యరూపాన ప్రతిదినం మనల్ని దర్శించే దేవుడు. మనం కూడా ప్రతిదినం ఆయన్ను వాక్యంలో ప్రత్యక్షంగా చూడగలం. వాక్యంలో ఆయన్ను చూచే స్థితికి ఎదుగుటే ఆశీర్వాదం. ఆయన వాక్యరూపాన మన హృదయంలో నిండుతుంటే మన బ్రతుకులు పండక మానవని ఎరగండి. హృదయం నిండినదాన్ని బట్టియే నోరు మాట్లాడుతుందని

యేసే చెప్పారు.. గమనించండి. మనమలా దేవున్ని అనగా వాక్యాన్ని ప్రేమిస్తుంటే మనకు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుతాయి. ఇది దేవుని వాక్యం మన కిచ్చిన భరోసా. నేను నా కుటుంబం అది నమ్మాం. మేం ఊహించన కార్యాలెన్నో దేవుడు మాయెడల చేసారు.. చేస్తూనే ఉన్నారు.. చేస్తూనే ఉంటారు. అందుకవసరమైనవన్ని సమకూరుతూనే ఉన్నాయి. అందుకు 'దేవునికి స్తోత్రం'. ఈ సంగతి నన్ను నాకుటుంబాన్ని అతి దగ్గరనుంచి చూచిన వారెందరో ఇస్తున్న సాక్ష్యానికి అక్షరూపం . మావలే నేడు లోకంలో అనేక కుటుంబాలు యేసుక్రీస్తుకు సాక్షులుగా ఉన్నాయి. మాబోటివారెందరో ఆయన్ను 'నమ్మదగిన దేవుడని' ప్రకటించుటకు కారణాలనేకం. రోజురోజుకు మా జీవితాల్లో ఎన్నో కార్యాలు జరుగుతూ మా ఎదుగుదలను లోకానికి ప్రస్ఫుటంగా కనబడజేస్తుంది. ఇలా అనేక సాక్ష్యాలు క్రైస్తవ కుటుంబాల్లో వినగలం, చూడగలం. దేవుడన్నవాడు మనచే ఆరాధింపబడుతూ పూజింపబడు తున్నాడంటే ఆ దేవుడు మనల్ని అంతము వరకు కాపాడినవాడై వుండాలి. మన మరణాంతరం కూడా ఆయన మనల్ని తన యెద్దకు చేర్చుకోవాలి. అప్పుడే మనం ఆయన్ను 'నమ్మదగినదేవుడని' లోకానికి ఘనంగా ప్రకటించగలం. యేసుక్రీస్తు మనల్ని విడువను ఎడబాయను అన్నారు. సదాకాలము మీతో ఉంటానని వాగ్దానం చేసారు. వాగ్దానం చేసినవాడు నమ్మదగిన వాడని పరిశుద్ధ గ్రంథంలో ఆయన్ను గూర్చి వ్రాయబడింది. అంతము వరకు మనల్ని ఆయన స్థిరపరుస్తారని కూడా చెప్పబడింది. కాబట్టి మనం జీవించి ఉన్నా ఈ లోకయాత్ర ముగించినా ఆయన మనల్ని తన యొద్దకు చేర్చుకొనును. ఇట్టి వాగ్దానాలు ఇచ్చి నెరవేరుస్తున్న యేసుక్రీస్తు వారే 'నమ్మదగిన దేవుడని' ఇప్పటికే ఎందరో ప్రకటిస్తున్నారు. అందుకు పరిశుద్ధ గ్రంథమే ఆధారం. మనమూ ఆలాగుననే పరిశుద్ధ గ్రంథంను బట్టియే ప్రకటించాలి. మేం ప్రకటిస్తున్నాం యేసుక్రీస్తు వారు 'నమ్మదగిన దేవుడని'. మరి, వాక్యం చదువుతూ ప్రొద్దున్న లేచినప్పటి నుంచి రాత్రి పండుకొనే ముందు కూడా ఆయన్ను అనేక కోరికలు కోరుతున్నవారందరూ ప్రకటిస్తున్నారా? సరిచూచుకోవాలి. లేకుంటే కనీసం ఇప్పటినుంచైనా ప్రకటించండి మన ప్రభువైన యేసుక్రీస్తు 'నమ్మదగిన దేవుడని'. ఏమంటారు? అవునంటారా? అవునంటారనే నా ప్రగాఢ విశ్వాసం! సందేహాలున్నా ప్రశ్నలున్నా వ్రాసి మరింత వివరణలు తెల్సుకోండి, అనేకులతో పంచుకోండి. ఆయన 'నమ్మదగిన దేవుడని'. మన బ్రతుకులను నిరంతరం నూతన పరుస్తూ మనకే ఆశ్చర్యం కల్గిస్తూ తద్వారా అనేకులను ఆలోచింపజేస్తున్న ఆయన మనకు ఎంతైనా 'నమ్మదగిన దేవుడు'. అలాగే పరిశుద్ధ గ్రంథంలో తప్పులు వెదకేవారికి విమర్శించే వారికి ఆయనే దేవుడా? అన్న ఆలోచనతో పరిశోధించే వారికి తానే 'నమ్మదగిన దేవుడనని' తన ఉనికిని లేఖనాల ద్వారా బయల పరుస్తారన్నది నిర్వివాదాంశం. ఆ విధంగాను ఎందరో ఆయన మార్గాన్ని అనుసరిచే వారిని లోకంలో చూడగలం . మన ప్రభువైన యేసుక్రీస్తును పరిశోధిస్తున్న కొలదీ ఆయనే 'నమ్మదగిన దేవుడు' అని ఎవరైనా సుళువుగా గుర్తించగలరు. తద్వారా తండ్రియైన దేవుని మరియు కుమారుడైన యేసుక్రీస్తు యొక్క కృపకు పాత్రులై నూతన జీవితాన్ని పొందుకోగలరు.

**ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను: సమస్తమును దేవునివలన నైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను.** ★

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

**Living Word Theological College**

*Admissions are in progress*



**Contact for more information and for prospectus at office :**

**# 101, YMCA Complex, S.D. Road, Secunderabad - 3. T.S.**

**040-27804433**

***Director : Dr.Dhana Raju Kota***

# క్రైస్తవ్యము మంచి మార్గము




బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

<u>ఇదియే రక్షణ మార్గము :</u>
తండ్రిని చేరుకొను ప్రతివానికి యేసే మార్గము, సత్యము, జీవము కాగా ఒకనాడు పరిసయ్యులతో ఆయన మాటలాడుచు గొఱ్ఱెలవంటి తన విశ్వాసులకు మంచి కాపరియు, వారు పోవు ద్వారము కూడ ఆయనేయనియు, ఆయనకు ముందుగా వచ్చిన వారందరు దొంగలును దోచుకొనువారునైయున్నారని పలికెను. గొఱ్ఱెలు వారి స్వరము వినలేదు గనుక యేసు – "నేనే ద్వారమును; నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై, లోపలికి పోవుచు బయటికి వచ్చుచు మేత మేయుచు నుండును" (యోహాను 10:9) అనెను.

<u>ఇదియే వెనుకటి పాపజీవితము నుండి మనలను తప్పించి కాపాడునది :</u> "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథీ 5:17).

<u>తండ్రియైన దేవుడు క్రీస్తు మూలముగా సమస్తము చేయగలడు :</u> "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటి కంటెను, ఊహించువాటన్నిటి కంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక ఆమెన్" (ఎఫెసీ 3:20,21).

<u>క్రైస్తవులు దేవుడిచ్చు సమాధానమును (శాంతిని) అనుభవింతురు :</u> యేసు ఇట్లనెను – "శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీకనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి" (యోహాను 14:27).



క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# పరీక్షించకపోతే...!

క్రైస్తవ్యంలో అనేకచోట్ల వ్యక్తారధనలెక్కువైపోతున్నాయి. తమ కోసం తమిష్టప్రకారం చెప్పే బోధకులను విశ్వాసులే ఎంచుకొనుట విడ్డూరం. అది రాయబడిన పరిశుద్ధ గ్రంథ వాక్య నెరవేర్పే కావొచ్చు. అది నెరవేర్చేందుకు ఉన్నత చదువులు చదువుకున్నవారు సహితం పోటీపడుట కడు విడ్డూరం. అలా ఎవరికి నచ్చిన బోధకుల్ని వారు పోగుచేసుకునే కాలమొస్తుందన్న పరిశుద్ధ గ్రంథం మాట ఈ తరం వారిలో నెరవేరుట బాధాకరం. ఎంత చదువు చదివినా.. వారు పరిశుద్ధ గ్రంథంలో అలా ఉందో లేదోయని పరీక్షింపకపోవుట దేవుని దృష్టిలో నేరమన్నది ఎరగాలి. విశ్వాసుల ఇంటికొచ్చి మాట్లాడిన వారు సహితం నెమ్మదిగా, ప్రేమ నటిస్తూ మాట్లాడాలన్న దానికి కట్టుబడిపోయారు. అట్టి వారికే విశ్వాసుల దగ్గర మనన్నన లభించుట ఓ వింత! బాగా చదువుకున్న విశ్వాసుల్లో కూడా ఇదే జాఢ్యం కనబడుతోంది. పరిశుద్ధ గ్రంథంలో ఉన్నదున్నట్లు మాట్లాడే వారంటే చదువుకున్న విశ్వాసులకే నచ్చనప్పుడు.. ఇక మామూలుగా ఆదివారాలు చర్చిలకెళ్లే వారికేం నచ్చుతారు. ఎవరేమన్నా.. ఏం చెప్పినా గుడ్డిగా నమ్మేయడమేనా? అది పరిశుద్ధ గ్రంథంలో అలా ఉందా లేదాయని పరీక్షించొద్దా? ఆలోచించాలి! గొప్ప గొప్ప చదువులు చదివాం, ఉన్నతోద్యాగాలు చేసాం.. చేస్తున్నాం.. అంటున్న వారైనా బోధకులు, పాస్టర్లు, లేక సువార్తికులు తదితర వ్యక్తులు చెప్పేది పరిశుద్ధ గ్రంథంకు అనుకూలమా కాదాయని పరీక్షించాల్సిందే. ఆ యా మాటలు మన కుటుంబాల్ని కట్టాలంటే అవి తప్పక దేవుని మాటలు.. వాటి భావములైయుండాల్సిందే. ఆ పూటకి ఆ యా మాటలు కాస్త బాధా కలిగించినా అవి దేవుని మాటలని ఎరిగి మనం మారాల్సిందేగాని అవి మారవు. ఎవరైనా సరే దేవుని ఇష్టాన్ని మనలో నెరవేర్చే మాటలు చెబుతున్నారా లేక మనల్ని బురిడీ కొట్టిస్తూ దేవుని సేవ ముసుగులో వారు ఆస్తులు పోగేసుకుంటున్నారా అన్నది విశ్వాసులు గమనించాలి. బోధకులు తాము బోధిస్తున్న మాటల్ని తాము, అలాగే విశ్వాసులు వింటున్న బోధల్ని విశ్వాసులు పరిశుద్ధ గ్రంథంలో రాయబడిన వాటిని బట్టి పరీక్షించుకోవాలి. అలా 'పరీక్షించకపోతే.. పోయేది నరకానికే అన్న దేవుని మాటల సారాన్ని అందరూ ఎరగాలి.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండని కోరుతున్నాం.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# దేవునికి సాటి ఎవరు!

టెక్నాలజీ అభివృద్ధికి ఆధారం ప్రకృతే! ప్రకృతిలో అనేక పదార్థాలను ఉపయోగించుకుంటూ టెక్నాలజీని అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే ప్రకృతిలో ఉన్న జీవులను చూచి మరికొన్ని ఆవిష్కరణలు చేసారనీ మనకు తెలుసు. ఉదాహరణకు తూనీగను చూచి హెలీకాప్టర్‌ను, రోకలిబండిని చూచి రైలును ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఏవి ఆవిష్కరించినా ముడిసరుకు ప్రకృతినుండే స్వీకరించబడిందన్నది నిజం.

ఆవిష్కరింపబడుచున్నవి ప్రకృతిలో కొన్నింటిని చూచుట లేక ఉపయోగించుట వలన మాత్రమే. అంటే దేన్నైనా ఆవిష్కరించేటప్పుడు అది ప్రకృతిలోగల ఏదో ఓ దానికి నఖలుగానే కన్పడుతుంది. దేవుడు ఈ సర్వసృష్టిని చేయుటకు మాదిరిగా దేన్ని తీసుకొని ఉంటారోనన్నది ఓ ప్రశ్నే. దానికి జవాబు దొరికే ఏకైక చోటు పరిశుద్ధ గ్రంథం అనే ఓ చిన్న పుస్తకం. కాని అందున్న సంగతులు అనంతం. పరిశోధించువారికి అవి ఆశ్చర్యానందాలు కల్గిస్తాయన్నది నిర్వివాదం. అందువల్ల దేవుని గూర్చి తెలుసుకోగోరువారు తప్పనిసరిగా పరిశుద్ధ గ్రంథంను చదివి ధ్యానించాల్సిందే. అందులో ఆయన మనస్సుంది. మనుష్యులకు ఆయన మహిమేంటో తెలియజేసే ఒకే ఒక గ్రంథం పరిశుద్ధ గ్రంథాన్ని కలిగుండుట, తద్వారా దేవున్ని, ఆయన కుమారుని ఎరుగుట మన భాగ్యం.

ఇక వివరణలోకి వెళ్దాం...

**ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు ★**

పై వాక్యంలో ఆయన 'మాత్రమే' అని వ్రాయుటకు కారణం ఇంకెవరూ లేరని, ఆశ్చర్యపోయే కార్యాలు దేవుడు తప్ప మరెవరూ చేయలేరని అర్థం.

**ఆకాశములు దేవుని మహిమను 'వివరించుచున్నవి'**
**అంతరిక్షము ఆయన చేతిపనిని 'ప్రచురపరచుచున్నవి' ★**

వివరించుటకైనా, ప్రచురించుటకైనా జీవం ఉండాలి. నిర్జీవ వస్తువులు వివరించలేవు, ప్రచురించుటా జరుగదు. ఆలోచించాలి!

దేవుని జ్ఞానం గూర్చి ఇటువంటి వచనాలు పరిశుద్ధ గ్రంథంలో కోకొల్లలు. మచ్చుకో రెండు చదివారు. దేవుని గూర్చి ఇలా ధ్యానం చేసుకుంటూపోతే అనేక ఆశ్చర్యకర విషయాలు, అబ్బురపరచే వచనాలు పరిశుద్ధ గ్రంథంలో చదువగలం. అలాగే దేవుడు పరిశుద్ధుడని పరిశుద్ధ గ్రంథం లో మాత్రమే చూడగలం.

> **దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం.**

దోషాల పుట్టగా అనేకులు చిత్రీకరించారు.. ఆ యా పుస్తకాల్లో వివరించారు. అట్టివారినే దేవుళ్లుగా వర్ణించారు..కొలుస్తున్నారు. మనుష్యుల్లా దేవుడే పాపానికి లోబడితే వారిని దేవుడనగలమా? దేవుడే అలా ఉంటే ఇక మనుష్యులు తప్పుచేయరా? చేస్తే తప్పేంటి? అని ప్రశ్నిస్తే అట్టివారి దగ్గర సమాధానం ఉంటుందా? ఆలోచించాలి! పాపాలను బట్టి మనుష్యులకు నరకదండనని అనేకమంది ఆధ్యాత్మిక గ్రంథకర్తలు రకరకాల పుస్తకాల్లో వివరించారు. వారు వివరించినది నిజమైతే ఈ లోకపాపాలకు లొంగిపోయి దేవునిగా పిలువబడుతున్న వారికే ముందుగా నరకదండన వేయాలి కదాయని ఎవరైనా ప్రశ్నిస్తే అవన్నీ దైవలీలల్లో భాగాలని సమర్థించుకోజూచుట వింటున్నాం.. చూస్తున్నాం.

దేవునికి, పాపానికి సంబంధమే లేదని పరిశుద్ధ గ్రంథం ఘంటాపథంగా చెబుతుంది. పాపము సాతాను సంబంధమనీ చెబుతుంది. సర్వోన్నతుడైన దేవున్ని అన్వేషించే శ్రమలేకుండా తన్ను గురించి సుళువుగా తెలుసుకొనేందుకు పరిశుద్ధ గ్రంథాన్ని దేవుడు మనకిచ్చారు. 'అందుకు దేవునికి స్తోత్రము'. బైబిల్ ద్వారా తెలుసుకున్న విషయాలను ఎదుటివారికి తెలియజేస్తూ ముందుకుసాగాలి. దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం. నేనే ఆ మార్గమన్న యేసుక్రీస్తుని గురించి దైవచిత్తానుసారంగా ఎరుగుటయే వివేకమంటుంది పరిశుద్ధ గ్రంథం. వారికే తండ్రియైన దేవుడు ఆసన్నుడు.

**వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని దేవుడు ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను. ★**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# నాయకత్వపు విలువలు


బిషప్.ఎం.ఎ.పాల్

నిస్సహాయమైన, నిరీక్షణ లేని గందరగోళ పరిస్థితిల్లో ఉన్న ప్రపంచములో మనం జీవిస్తున్నాము. దినదినానికి నైతిక విలువలు దిగజారి పోతున్నాయి. జీవితములోని ప్రతిరంగములోను నాయకత్వపు లోటు హెచ్చుగా ఉన్నది. ఏ సమాజమైతే లోకరీతిలో స్థాపింపబడి లోకానుసారముగా కట్టబడుతుందో ఆ సమాజము తప్పకుండా శిథిలమైపోతుంది. గొప్ప సామ్రాజ్యాలైన ఐగుప్తు బబులోను మరియు రోమా సామ్రాజ్యాలు ఎన్నో తరాలు నిలిచియుండునట్లు గొప్ప ఆశయాలతో నిర్మింపబడినప్పటికి విచారకరమైన విషయమేమంటే అవికూడా అదృశ్యమై పోయినవి. జ్ఞాపకముంచుకొనదగిన విశేషాలేమీ మిగల్చకుండానే పూర్తిగా నాశనమైపోయినవి. కాని, స్థిరమైన రాజ్యము, మరియు అత్యున్నతమైన సార్వభౌమాధికారములు కలిగియున్న నాయకుడైన ప్రభువైన యేసు క్రీస్తు మనకున్నాడు.

యేసు క్రీస్తు రాజుగాను, నాయకునిగాను జన్మించెను. నాయకత్వమును గూర్చిన అద్భుతమైన పాఠములను క్రీస్తు యేసు యొక్క జీవితము నుండి నేర్చుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పి 2: 5-11లో క్రీస్తు తన్ను తాను తగ్గించుకొనే తత్వమును సేవకునిగా ఆయన పాత్ర యొక్క స్వభావమును, శైలిని ప్రత్యక్షపరిచాడు. ఇక్కడ క్రీస్తు ఏవిధముగా పరలోక మహిమను విడచి ప్రజలకు సేవ చేయుటకు ఒక సేవకుని బాధ్యతను తన మీద వేసుకొనిన విధానమును బట్టి తండ్రియైన దేవుడు భూమి మీదను, పరలోకములోను కూడా అత్యున్నత స్థానమునకు ఆయనను హెచ్చించెను. అదేమనగా ప్రతిమోకాలు ఆయన నామమున వంగునట్లును, ప్రతినాలుక యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును హెచ్చించెను. సేవకుని స్థానమునుండి హెచ్చించ బడుటకు మూలము తగ్గించుకొనే తత్వమని మనము గ్రహించగలము. ఇచ్చట సేవకుడు, నాయకుడు అను రెండు విధములైన స్వభావములను చూచుచున్నాము. సమర్థుడైన నాయకుడుగా ఉండవలెనంటే సేవకునిగా ఉండుట నేర్చుకోవాలి.

అధికారమును ఆశించుట ద్వారా అనేకసార్లు మనము ఇతరుల మనస్సును నొప్పించవచ్చు. అన్యులు కూడా అజ్ఞానము చేత ఇతరులపై తమ అధికారమును ఉపయోగించుదురు. లేఖనమందలి యేసు బోధలు నాయకుడు సేవకునిగా ఉండాలని తేటపరుచుచున్నవి. స్వయంగా యేసుక్రీస్తు కూడా ఈ లోకమునకు మనుష్యులకు సేవచేయుటకేగాని, సేవ చేయించుకొనుటకు రాలేదు. మార్కు 10:45 లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అందరికొరకు తన ప్రాణము అర్పించుటకు వచ్చెనని సెలవిచ్చాడు.

ధర్మశాస్త్రప్రవీణుడు, సెన్‌హెడ్రీన్ సభలో అధికారముగల ప్రసిద్ధిచెందిన నాయకుడునైన పౌలు తిరిగి లేచిన క్రీస్తు చేత సంధింపబడిన తరువాత అతని జీవితము పూర్తిగా రూపాంతరము చెందినది. మూడు సంవత్సరములు అరేబియా దేశములో ఉండి విజయవంతమైన జీవితమునకు రహస్యాన్ని మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యుడుగా ఉండుటకు నేర్చుకొనెను. తాను యేసుక్రీస్తు యొక్క "డ్యూలాస్" అని వ్యాఖ్యానించెను. ఒక బానిసకు ప్రత్యేకమైన హక్కులు కాని, ఆధిక్యతలు కాని ఉండవు. అతడు తన యజమాని ఆజ్ఞలకు విధేయత చూపవలసినదే. ఇతరులను ప్రభావితము చేయగల ప్రతిభావంతమైన నాయకత్వము లోబడుట అనే మాదిరి ద్వారానే చూపించగలము. (ఫిలిప్పి 3:17) సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి, మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురిపెట్టి చూడుడి. అందుచేత పౌలు తీతుకు మాదిరి కరమైన మంచిపనులు చేయవలెనని హెచ్చరించెను.

తీతు 2:7 "పరపక్షమందుడువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యములు విషయమై మదిరిగా కనబరుచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనది గాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను'. పౌలు ఇట్టి సలహానిచ్చి పెద్దలను ఏర్పాటు చేయుటకు తీతును క్రేతులో విడిచి పెట్టెను.

తీతుకు 1:5 "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించుట నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని". ఎందుకనగా క్రేతునందలి సంఘములో ఎటువంటి లోపములు కలిగియున్నదో ఈ క్రింది వచనములు ద్వారా మనము గ్రహించగలము. (తీతు 1:10-12). దేవుని ఎరుగుదమని వారు చెప్పుచుందురు గాని, అసహ్యులను, అవిధేయులను ప్రతి సత్కారము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతు 1:16). ఇట్టి జనుల మధ్య తీతు నాయకత్వము వారిని ప్రభావితము చేసి అచ్చటి సేనను స్థిరపరచెను.

<u>నాయకునికుండవలసిన అర్హతలు:</u>

ఒకడు శిష్యుడు కాకుండా నాయకుడు కాలేడు. ఒక నాయకుడు యథార్ధవంతుడై యుండాలి. దర్శనము కలవాడై యుండాలి. (సామెతలు 29:18)

సామెతలు 28: 18"యదార్ధముగా ప్రవర్తించువాడు రక్షింపబడును. మూర్ఖప్రవర్తన గలవాడు హటాత్తుగా పడిపోవును". నాయకుడు దేవుని యొక్క ఉద్ధేశ్యమును, ప్రణాళికను ఎరిగినవాడై విధేయతకలవాడై యుండాలి. ఇతడు పాపముతోను, లోకముతోను, ఎన్నడూ రాజీపడనివాడై యుండాలి. భవిష్యత్తును గూర్చి సరియైన గ్రహింపు కలిగి, ప్రణాళికబద్దంగా జీవించె వాడై యుండాలి. ఎటువంటి భాద్యతనైన స్వీకరించువాడై యుండాలి. పరిపక్వమైన స్థితికలవాడై యుండాలి.

మరి ముఖ్యముగా నాయకుడు కాపరి హృదయమును కలిగిన వాడై వాక్యమును భోధించగల సమర్థుడై యుండవలెను. అతడు తన కుటుంబ వ్యవహారములను, సేవాభారాన్ని సమర్థవంతముగా నిర్వహిస్తూ తన మాదిరికరమైన జీవితము ద్వారా ఇతరులను నడిపించలగాలి. ఇతరులను నడిపించవలెనంటే నాయకుడు ప్రతిభావంతుడుగాను, అధికారముతో కూడిన జయ జీవతము కలిగి ఏ విషయమునందును రాజీపడనివాడుగా ఉండవలెను. (తీతు 1:5-9).

ఇటువంటి దైవిక నాయకత్వపు ఆవశ్యకత ఈనాడు ఎంతో ఉంది. తన ప్రజలను సరియైన మార్గములో నడిపించుటకై సమర్థులైన నాయకుల కొరకు దేవుడు వెదుకుచున్నాడు.

యిర్మీయా 23:3,4"మరియు నేను వాటిని తోలివేసిన దేశములన్నిటిలో నుండి నా గొర్రెల శేషమును సమకూర్చి తమ దొడ్లకు వాటిని రప్పించెదను. అవి అభివృద్ధిపొంది విస్తరించును. ఇక మీదట అవి భయపడకుండను బెదిరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను వీరు నా గొర్రెలను మేపెదరు ఇదే యెహోవా వాక్కు".

ఈలాంటి దైవిక లక్షణములు గల నాయకులను దేవుడు లేపును గాక. ఆమెన్.

## ఆత్మీయ పుట్టినరోజు జరుపుకున్న బిషప్ ఎం.ఎ.పాల్!

**<u>అక్టోబర్ 7, విశాఖపట్నం :</u>** ఎన్.సి.కె.ఎ. మరియు క్రైస్ట్ చర్చ్ వ్యవస్థాపకులు బిషప్ ఎం.ఎ.పాల్ ఆత్మీయ పుట్టినరోజు (బాప్తిస్మం తీసుకున్న రోజు)ను సేవకులు, కుటుంబీకులు, విశ్వాసులు తదితరుల మధ్య క్రైస్ట్ చర్చ్ వేదికగా జరుపుకున్నారు. పాల్గొన్నవారు ఆయన గురించి, ఆయన చేసిన సేవలను గురించి తెలుపుతూ ఆయన్ని కొనియాడారు. గతేడాది ఇదే తేదీకి ముందురోజునాడు జరిగిన భయంకరమైన కారు యాక్సిడెంట్‌లో ఆయన్ని దేవుడు ఏ విధంగా తప్పించారో తలచుకున్నారు. రాబోవు రోజుల్లోను సేవలో బలంగా వాడబడుతూ మాదిరిగా ఉంటూ అనేకుల అక్కరల్లో పాలుపంచుకోవాలని ఆయన గురించి ప్రార్థించారు. తదనంతరం అందరికి విందు ఏర్పాటు చేసారు.

## కనబడుట లేదు



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి మా తండ్రిగారైన శ్రీ మద్దిరాల పరసయ్య గారు. ఆయన పుట్టిన తేదీ 4-3-1944. మేము విజయవాడ వాస్తవ్యులం. నులకపేట మా ఊరు. 15-07-2011న మా తండ్రిగారు మంగళగిరి - తాడేపల్లి మధ్యలోనున్న నులకపేటలో ఇంటినుండి వెళ్లిపోయారు. అప్పట్నుంచీ మేము వెతుకుతూనే ఉన్నాం. ఆయన మీలో ఎవరికైనా, ఎక్కడైనా కనబడితే వెంటనే మాకు తెలియజేస్తారని ఆశిస్తున్నాం. ఉద్యోగరీత్యా మేము విశాఖపట్నంలో ఉంటున్నాం. ఆయన రాకకోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. ఆయన ఎక్కడున్నా వెంటనే రావాలని కోరుకుంటూ దేవున్ని ప్రార్థిస్తున్నాం. మీరూ ప్రార్థించాలని కోరుతున్నాం. నాన్నగారూ! మీరెక్కడున్నా వెంటనే తిరిగి వచ్చి మమ్మల్ని సంతోషింపజేస్తారని ఆశిస్తున్నాం. ఇట్లు.. ***మీ కుమార్తె విజయకుమారి మరియు కుటుంబీకులు.***

**అడ్రసు : శ్రీనివాస రెసిడెన్సి, టిఐసి పాయింట్, ఆరిలోవ, విశాఖపట్నం - 40. ఫోన్ : 9885771982**

## యుద్ధనౌక


**డా.పి.బి.మనోహర్**
తెనాలి

వారు సితారా స్వరమండల తంబుర సన్నాయిలను వాయించుచు ద్రాక్షారసము త్రాగుచు విందు చేయుదురు గాని యెహోవా పని యోచింపరు (యెషయా 5:12)

1940లో అమెరికా ప్రభుత్వమువారు విలియం ఫ్రాన్సిస్ గిబ్స్ అనే ఇంజనీర్‌ను ఒక యుద్ధనౌక తయారు చేయుటకు నియమించారు. గిబ్స్‌గారు 80 మిలియన్ డాలర్లు (560 కోట్ల రూపాయలు) ఖర్చుపెట్టి ఒక నౌకను నిర్మించారు. దానిపేరు యస్.యస్.యునైటెడ్ స్టేట్స్. దానిని నిర్మించుటకు 12 సంవత్సరములు పట్టినది.

15 వేలమంది సైనికులు ఒకేసారి దానిలో ప్రయాణం చేయవచ్చును. ఆ నౌక గంటకు 50 మైళ్ల వేగముతో ప్రయాణం చేయగలదు. 2000 తుపాకులు, 250 ఫిరంగులు నిలువ చేయవచ్చును. నౌక పొడవు 990 అడుగులు. ఆ నౌకలో 695 గదులు ఉన్నవి. 4 భోజన శాలలు ఉన్నవి. రెండు సినిమా థియేటర్లు ఉన్నవి. 19 లిఫ్టులు ఉన్నవి. పై భాగములో 5 ఎకరముల వైశాల్యముగల ఖాళీ స్థలము ఉన్నది.

అయితే ఆ నౌక యుద్ధము చేయుటకు ఒక్కసారి కూడ ఉపయోగించ బడలేదు. దానిలో సైనికులు ఎన్నడూ ప్రయాణం చేయలేదు. అమెరికా ప్రెసిడెంట్‌లు, సెనెట్ మెంబర్లు విహారయాత్రలకు వెళ్లుటకు ఈ నౌకను ఉపయోగించారు. అది పూర్తిగా ఎయిర్ కండిషన్ చేయబడిన నౌక గనుక ప్రభుత్వాధికారులు విశ్రాంతిగా, విలాసముగా తిరుగుటకు ఆ నౌకను ఉపయోగించుచున్నారు.

నేడు క్రైస్తవ సంఘములను చూచిన ఈ యుద్ధ నౌకవలె ఉన్నట్లు నాకు తోచుచున్నది. సంఘము సాతాను దుర్గములను పడగొట్టుటకు నిర్మించబడినది. అనేకులను శిష్యులుగా చేయవలసిన బాధ్యత క్రైస్తవ సంఘముపై ఉన్నది. యేసుప్రభువు యొక్క చివరి ఆజ్ఞను (కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; మత్తయి 28:19) నేరవేర్చకుండా సంఘము విలాసముగా కాలమును వెళ్లబుచ్చుచున్నది.

సంగీత మహోత్సవములు జరుపుకొనుచున్నారు. క్రిస్మస్ పండుగను ఆచరించుచున్నారు. వార్షికోత్సవ సభలను నిర్వహించుచున్నారు. పాస్టర్ల షష్టిపూర్తి కార్యక్రమములను నిర్వహించుచున్నాము. పాత చర్చి భవనములను పడగొట్టి క్రొత్త భవనములను నిర్మించుకొనుచున్నారు.

ఈరోజు ప్రభువు వస్తే భారతదేశములో సుమారు 120 కోట్లమంది నరకమునకు వెళ్లుచున్నారని మనము గుర్తించుటలేదు. ప్రతి దినము ఆహారము లేక, సరియైన వైద్య సదుపాయము లేక 20వేలమంది పిల్లలు మరణించుచున్నారని మనకు పట్టదు. యుద్ధము చేయవలసిన మనము విశ్రాంతిగా కూర్చుండి విహారయాత్రలకు వెళ్లుచున్న యస్.యస్.యునైటెడ్ స్టేట్స్ నౌకవలె ఉన్నాము.

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ మన కళ్లు పుట్టినప్పటి నుంచి ఒకే సైజ్‌లో ఉంటాయి కానీ ముక్కు, చెవులు మాత్రం పెరుగుతూనే ఉంటాయి.

❖ ఆస్ట్రేలియాలోని ఉత్తరభాగంలో ఉన్న కూబర్ పెడీ ప్రజలు వేసవికాలం వచ్చిందంటే భూగర్భంలోని ఇళ్లకు వెళ్లిపోతారు.

❖ మేకలు తిని విసర్జించిన అర్గాన్‌పండ్ల విత్తనాలతో వంటనూనే తయారు చేస్తారు.

❖ ప్రతి 20 మందిలో ఒకరికి ఒక పక్కటెముక ఎక్కువగా ఉంటుంది.

❖ కాల్గేట్ కంపెనీ మొదట పేస్ట్‌ను తయారు చేసినపుడు గాజు జాడీలో పెట్టి అమ్మేది.

❖ లిప్‌స్టిక్‌లలో చేప పొలుసులు వాడతారు.

❖ వెల్లుల్లితో తయారుచేసిన వంటకాల్ని మాత్రమే అమ్మే రెస్టారెంట్ ఒకటి స్టాక్‌హోమ్ నగరంలో ఉంది. కేక్ కూడా వెల్లుల్లితో తయారు చేసిందే అమ్ముతారక్కడ.

❖ కంబోడియాలో ఒక నది సంవత్సరానికి ఆరు నెలలు ఉత్తరానికి, మిగతా ఆరు నెలలు దక్షిణానికి ప్రవహిస్తుంది. దాని పేరు టాన్లేశాప్.

❖ ఇటలీవాసుల లక్కీనెంబర్ 13.

❖ ప్లాస్టిక్ పరిశ్రమ స్థాపకుడు లియోహెండ్రిక్ బికెలాండ్.

❖ ఆఫ్రికాలో అతి పొడవైన నగరం కైరో.


❖ మనిషి రోజుకి సగటున 15 సార్లు నవ్వుతాడు.



# అపొస్తలుల కార్యములు – ఓ వివరణ!

'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!

7



**తె**లంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

ప్రశ్న : **యేసుక్రీస్తు మధ్య ఆకాశములో వచ్చునప్పుడు సంఘము పరలోకమునకు ఆరోహణమగుచుండగా పరిశుద్ధాత్ముడు పరలోకమునకు ఆరోహనము కాదు అను సత్యమును అపొ.కా.2:19-20వ వచనముల ఆధారముగ నేర్చుకుందాము.**

యేసుక్రీస్తు పునరుత్థానము పొందిన పిమ్మట 40 దినముల వరకు తాను ఏర్పరచుకొనిన అపొస్తులులకు మరియు ఇతర శిష్యులకు అగుపడుచు వారికి దేవుని రాజ్యము గురించి బోధించుచు తన్నుతాను సజీవునిగా కనపరచుకొనెను. ఈ 40 దినముల తాను చేసిన పరిచర్య గురించి మత్తయి 28, మార్కు 16, లూకా 24 యోహాను 21 అధ్యాయములలో చదువగలము. ఈ 40 దినముల తరువాత పరలోకమునకు ఆరోహణమాయెను (అపొ.కా.19)

ఆ తదుపరి శిష్యులు యేసు ఆజ్ఞకు లోబడి కనిపెట్టి ప్రార్థించారు (అపొ.కా. 1:14) అట్లు వారు కనిపెట్టి ప్రార్థించుచుండగా యూదుల పెంతెకోస్తు పండుగ దినమున వారంతా పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకొని ఉన్నారు (అపొ.కా.2:14). ఆ దినమున పేతురు భక్తుడు ప్రసంగించుచు (యోవేలు 22:28-31)లో వ్రాయబడిన ప్రవచనముల ప్రకారము దేవుడు పరిశుద్ధాత్మను కుమ్మరించి ఉన్నాడని ఆయన చెప్పియున్నాడు (అపొ.కా.2:14-21).

నేడు యేసుక్రీస్తు మధ్యాకాశములో వచ్చునప్పుడు సంఘము పరలోకమునకు కొనిపోబడును. అను విషయము దాదాపు అందరు క్రైస్తవులకు తెలుసు. ఇట్లు సంఘము పరలోకమునకు కొనిపోబడునపుడు పరిశుద్ధాత్ముడు కూడ తిరిగి పరలోకమునకు కొనిపోబడునని కొందరు క్రైస్తవులు తప్పుగా భావిస్తారు. అట్లు కాకుండా సంఘము పరలోకమునకు కొనిపోబడిన తదుపరి 7 సం॥ల కాలములలో కూడ పరిశుద్ధాత్ముడు ఈ భూమిపైనే ఉంటాడు అనునది మన నేటి బైబిల్ పఠనము. ఇందుకు ఈ దిగువ బైబిల్ వాక్యములను గమనించాలి.

1. యోహాను 14:16 నందు యేసుక్రీస్తు ఆదరణ కర్త (అనగా పరిశుద్ధాత్ముడు) ఎల్లప్పుడూ మానవులలో ఉంటాడు అని చెప్పియున్నాడు. అనగా పరిశుద్ధాత్ముడు తిరిగి పరలోకమునకు వెళ్లడు.

2. మొదటిగా జెకర్యా 12,13,14 అధ్యాయములు యేసుక్రీస్తు 7 సం॥ చివరలో తాను భూమిపైకి దిగివచ్చి క్రీస్తు విరోధితో తాను చేయు హర్ మెగిద్దోను యుద్ధము గురించి వ్రాయబడియున్నదని మనము తెలుసుకొని ఉండాలి. ఆ దినము క్రీస్తు విరోధి సైన్యము కలవరపడునని (జెకర్యా 12:4) ఆయన ఒలీవల కొండమీద మొదటిగా తన పాదములుంచునని (జెకర్యా14:4), ఆయనతో కూడా పరిశుద్ధులందరు అనగా మనము వచ్చుదుమని (జెకర్యా 12:5) తదుపరి అనగా 1000 సం॥ల పరిపాలనలో యెహోవా (యేసుక్రీస్తు) సర్వలోకమునకు రాజుగా ఉండునని (జెకర్యా 12:5) ఈ అధ్యాయములో చూడగలము.

ఆ 7సం॥ల కాలములలో ఇశ్రాయేలీయులు కౄరమృగము (అనగా క్రీస్తు విరోధి) యొక్క ముద్ర వేసుకొనరు మరియు ఆయనకు నమస్కరించరు కనుక ఇశ్రాయేలీయులు కౄరమృగము చేత బహు శ్రమలు అనుభవిస్తారు. ఇట్లు 7సం॥ల కాలములలో ఇశ్రాయేలీయులు శ్రమలలో ఉండగా దేవుడు వారిపై తన ఆత్మను అనగా పరిశుద్ధాత్మను కుమ్మరించునని ఆ తదుపరి సిలువ వేయబడిన యేసును చూస్తారని జెకర్యా 12:10లో చదువుచున్నాము.

ఇట్లు మనము ప్రస్తుత సంఘము కాలములో మాత్రమూ కాకుండా సంఘము పరలోకమునకు ఆరోహణమైన పిమ్మట కూడ అనగా 7సం॥ల కాలములలో కూడా పరిశుద్ధాత్ముడు (అనగా ఆదరణ కర్త) భూమిపై ఉంటాడు అని మనము నేర్చుకోగలము.

3) యోవేలు గ్రంథములో కూడ సంఘము పరలోకమునకు ఆరోహణమైన పిమ్మట 7 సం॥ల కాలములలో పరిశుద్ధాత్ముడు ఈ భూమిపై ఉంటాడు అని నేర్చుకోగలము. ఇందుకు మొదటిగా యేసుక్రీస్తు 7 సం॥ల చివరలో కౄరమృగముతో యుద్ధము చేయుటకు ఈ భూమిపైకి దిగివచ్చు దినము, భయంకరమైన దినమని మనము గ్రహించాలి (యోవేలు 1:15, ప్రకటన 19:11-21) ఈ 7 సం॥ల చివరలో యేసుక్రీస్తు భూమి పైకి రానైయుండగా అది భయంకరమయిన దినము మరియు మహా దినము ఆ రాకడకు ముందు అనగా 7 సం॥ల కాలములలో అనగా యేసుక్రీస్తు మధ్యాకాశపు రాకడలో ఎత్తబడక విడువబడి ఉన్నట్టి ప్రజలను వారి పాపములను బట్టి వారిలో ఒప్పుకోలు కలిగించుటకు పరిశుద్ధాత్ముడు కొన్ని సూచక క్రియలు జరిగించుట అవసరము. కనుక 7 సం॥ల కాలములలో పరిశుద్ధాత్ముడు ఈ భూమిపైనే ఉంటాడు. అట్లు ఈ పరిశుద్ధాత్ముడు భూమిపై జరిగించు సూచక క్రియలు దిగువ గమనించగలము.

**1) రక్తము కలుగజేయుట (అపొ.కా. 2:19)**

ఎ : ప్రకటన 8:7లో మొదటిది దూత బూర ఊదినప్పుడు అగ్ర రక్తముతో మిళితమైన వడగండ్లు, అగ్నియు పుట్టి భూమిపై పడవేయబడుచున్నవి

బి : ప్రకటన 8:8లో సముద్రములో మూడవ భాగము రక్తమాయెను

సి : ప్రకటన 11:16లో ఇద్దరు సాక్షులు వారికి కష్టమైనప్పుడెల్ల నీళు రక్తముగా చేయుచున్నారు

డి : ప్రకటన 16:3-6 సముద్రము పీనుగు రక్తముగా మార్చబడుచున్నది

**2) అగ్నిని కలుగజేయుట (అపొ.కా. 2:19)**

ఎ : ప్రకటన 8:5లో నిప్పులు భూమిపై పడవేయబడుచున్నవి

బి : ప్రకటన 8:8లో అగ్నిచే మండుచున్న పెద్ద కొండ వంటిది

సి : ప్రకటన 9:17-18లో గుర్రముల నోటినుండి అగ్ని ధుమ గంధకముల వలన మనుష్యులలో మూడవ భాగము చంపబడెను

డి : ఇద్దరు ప్రవక్తల నోటినుండి అగ్ని బయలువెడలి వారి శత్రువులు దహించి వేయబడుచున్నారు (ప్రకటన 11:5)

ఇ : ప్రకటన16:8 మనుష్యులను అగ్నితో కాల్చుటకు సూర్యునికి అధికారము ఇవ్వబడెను

ఎఫ్ : ప్రకటన 18:8 క్రీస్తు విరోధి పట్టణమును దేవుడు అగ్నిచే కాల్చివేయుచున్నాడు

**3) పొగ ఆవిరి కలుగజేయుట (అపొ.కా. 2:19)**

ఎ : ప్రకటన 9:2 అగాధమునుండి పొగ బయలు వెడలుచున్నది

బి : ప్రకటన 9:17-18 గుర్రముల నోటినుండి ధూమము (పొగ) వెడలుచున్నది

సి : క్రీస్తు విరోధి పట్టణమైన బబులోనును దేవుడు అగ్నితో కాల్చివేయగా ఆ పట్టణము నుండి పైకి ధూమము (పొగ) ఎగయుచున్నది

డి : ప్రకటన 19:3 పట్టణము యొక్క పొగ యుగయుగములు పైకి లేచుచున్నది.

**4) సూర్యుడు చీకటిగా మార్చబడుట (అపొ.కా. 2:22)**

ఎ : సూర్యుడు కంబళివలె నలుపాయెను (ప్రకటన 6:12)

బి : సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మెను (ప్రకటన 8:12)

సి : కౄరమృగము యొక్క రాజ్యము చీకటి కమ్మెను (ప్రకటన 16:10)

డి : చీకటి సూర్యుని కమ్మెను (మత్తయి 24:29)

**5) చంద్రుడు రక్తముగా మారును**

ఎ : చంద్రబింబమంతయు రక్తమాయెను (ప్రకటన 6:12)

బి : చంద్రుడు కాంతినియ్యడు (మత్తయి 24:29)

ఇట్లు 7 సం॥ల చివరలో యేసుక్రీస్తు విరోధితో యుద్ధము చేయుటకు భువిపైకి వచ్చునట్టి ఆ దినము భయంకరమైన దినము (యోవేలు 2:31) మహా దినము (అపొ.కా.20:22) ఆ దినమునకు ముందుగా అనగా 7 సం॥ల కాలములలో పరిశుద్ధాత్ముడు భూమిపై రక్తము, అగ్ని, పొగ, ఆవిరి భూమిపై కలుగజేస్తాడు అనియు మరియు ఆ 7సం॥ల కాలములలో పరిశుద్ధాత్ముడు సూర్యుని చీకటిగాను చంద్రుని రక్తవర్ణముగాను మార్చునని (అపొ.కా. 2:19-20)లో చదువుచున్నాము. కనుక, నేటి బైబిల్ పఠనములో సంఘము పరలోకమునకు ఎత్తబడునట్లు పరిశుద్ధాత్ముడు పరలోకమునకు కొనిపోబడక 7సం॥ల కాలములో పై వివరించిన సూచక క్రియలు జరిగించి మానవులు తాము జరిగించు పాపములను ఒప్పుకొనునట్లు చేస్తాడు.

# ఆనందమే జీవిత మకరంధం

**సృ**ష్టిలో మానవులకు తప్ప మరి ఏ ఇతర జీవజాతికి లేని అవకాశం – సంతోషంగా గడపగలగటం – ఏడవడానికైతే ఏదో ఒక కారణం కావాలి. నవ్వడానికి ఏ కారణమూ అక్కరలేదు. అందాన్ని, ఆనందాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించే అద్భుతమైన ఔషదం నవ్వు. ఎంతగా అలంకరించుకొన్నా రాని అందం, ఆనందంగా నవ్వుతూ ఉన్నప్పుడు వస్తుంది ఆనందమే అందం. అందమే ఆనందం. ఆనందమే జీవిత మకరందం.



**పి.ఇమ్మానుయేలు,**
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

సంతోషం మానసికమైనా, దాని ప్రభావం శారీరకపరంగాను ఉంటుంది. మనసు ఉత్సాహంగా ఉన్నప్పుడు శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయంటారు. సంతోషమే ఆరోగ్య ప్రదాయిని, సంతోషమే సగం బలం. సహజబలం. అందువల్ల ఆనందమే ఆరోగ్యం. ఆరోగ్యమే మహాభాగ్యం.

అన్ని కళల్లోనూ, జీవించడమే గాక కళ జీవితంలో సంతోషాన్ని ఆస్వాదించేవారే కళావేత్తలౌతారు. నా జీవితంలో అనేక సమస్యలున్నాయి. కానీ, ఆ సంగతి నా పెదవులకు తెలియకపోవుట వల్ల అవి నవ్వుతూనే ఉంటాయి. నవ్విస్తూనే ఉంటాయి. అని చమత్కరించేవారు ప్రపంచ ప్రఖ్యాత హాస్యనటుడు 'చార్లీ చాప్లిన్'. సంతోషమే స్వర్గం. దు:ఖమే నరకం అని మేధావులు ఏనాడో బోధించారు. స్వర్గంలాంటి సంతోషాన్ని సొంతం చేసుకోవాలంటే ఎక్కడికో వెళ్లనవసరం లేదు. ఏదో చేయనక్కరలేదు ఉన్న స్థితిలో సంతోషంగా ఉండలేకపోతే నువ్వెక్కడికి వెళ్ళినా, ఎలా మారినా సంతోషంగా ఉండలేవు. అలాంటి సంతోషాన్ని మనిషి పొందడం ఎలా? అతడి మనసే ఒక మహా మంత్రదండం. దానితో జీవితాన్ని ఆనంద బృందావనంగా మార్చుకోవడం అతడి చేతుల్లోనే, చేతల్లోనే ఉంది.

సంతోషానికి చిరునామా ఎక్కడోలేదు. 'నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించు' అని చాటిచెప్పిన మన ప్రభువైన యేసుక్రీస్తు బోధనను పాటించునప్పుడు ప్రపంచం ఆనందమయమౌతుంది. దు:ఖము కలిగినప్పుడు ఇతరులతో పంచుకుంటే అది సగమవుతుంది. ఆనందం కలిగినప్పుడు నలుగురికీ పంచిపెడితే అది రెట్టింపు అవుతుంది.

ఏ స్త్రీకైనను పదివెండి నాణెములుండగా వాటితో ఒక నాణెము పోగొట్టుకొంటే ఆమె దీపము వెలిగించి ఇల్లు ఊడ్చి అది దొరుకు వరకూ జాగ్రత్తగా వెతకదా? అది దొరికినప్పుడు తన చెలికత్తెలను, పొరుగువారిని పిలిచి – నాతో కూడ సంతోషించుడి నేను పోగొట్టుకొనిన నాణెము దొరికినదని వారితో చెప్పునుగదా – లూకా 15:8-10.

ఒకచోట చిత్ర కళా ప్రదర్శన జరుగుతోంది. అక్కడ తమ చిత్రాలను అమ్ముకోవాలని వచ్చిన చిత్రకారులు 'వచ్చినవారికి మా చిత్రాలు నచ్చుతాయో లేదో.. వాళ్ళు మా చిత్రాలను కొనుక్కుంటారో లేదో' అని ఆందోళన చెందుతుంటారు. చిత్రాలను కొనుక్కోవడానికి వచ్చిన వారు 'ఇది ఇంత ధర చేస్తుందోలేదో? అని లోలోపల సతమతమవుతున్నారు. కేవలం చూడడానికి వచ్చిన కళాభిమానులు మాత్రం అందులోని కళాభిమానాన్ని ఆస్వాదిస్తూ, ఆనందిస్తూ కనిపించారు. ఎందుకంటే అక్కడున్న ఏదీ వాళ్ళ సొంతం కాదు గనుక సొంతం చేసుకోవాలన్న కోరిక వాళ్ళకులేదు.

మనిషి జీవితంలో స్థిత ప్రజ్ఞత కలిగి ఉన్నప్పుడు కంటికి కనిపించిన ప్రతి ఒక్కటి సొంతం కావాలనే స్వార్థపూరిత కోరికను విడిచిపెట్టినప్పుడు ఇతరులకు నిస్వార్థంగా సహాయం చేసే మనస్సు కలిగినప్పుడు స్వార్థ ప్రపచం తనదే అనిపిస్తుంది. అప్పుడు అతడు ప్రేమను అంతటా పంచే విశ్వమానవుడిగా మారతాడు. అదే అతనికి ఆనందం ఇస్తుంది. సంతోషమే స్వర్గమన్నది అతడి అనుభవానికి తెస్తుంది.

జీవితం అత్యంత అమూల్యమైనది. అపురూపమైనది. ఏదోవిధంగా బ్రతకడానికి కాదు. ఆనందంగా జీవించడానికే ఈ జీవితం ఉంది. సమయాన్ని కేవలం వినియోగించడంలేదు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి, ఆనందానుభూతిని సాధించడమే అతడి లక్ష్యం కావాలి. అప్పుడే జీవితం సార్థకమవుతుంది!

For **Christavanaadu free App** Visit
**Web Site**
**www.christavanaadu.weebly.com**

**E-Mail : christavanaadu@gmail.com**
**christavanaadu1@yahoo.co.in**

## 'ప్రసంగ సహకారి' ఎడిటర్ డా.ఎన్.జయకుమార్రావు కన్నుమూత







సమాధుల దొడ్డిలో...!

### 'అనుబంధపు జ్ఞాపకాలలోనికి దూరి'

ప్రసంగానికి సహకారం
దైవ సహకారంతో
పరదేశికి పయనమయ్యింది,
సమాజ సేవకుని హస్తం
ఇక సెలవంటూ
దైవ హస్తం నీడన
విశ్రాంతి తీసుకుంటుంది,
మనసు లోతుల్లోనికి దూరే
కవితాత్మక కలం
విధాత రాతకు శిరసావహించి
సిరాను సుదూర తీరానికి విదిలించింది,
జయకుమారుని జీవితం
విజయంగా ముగించబడి
దైవ కుమారుని చెంత
నిత్యమూ గడిపే
మరో జీవితాన్ని ప్రారంభించింది,
జయకుమార్ గారూ!
నా అనుబంధపు పుస్తకానికి
మీరు ముడివేసిన ముందుమాట
నాకో నిత్య జ్ఞాపకం,
మన కొద్దిపాటి సంభాషణా సమయం
అస్తమానూ నెమరువేసుకొనేంత
ఆహ్లాదకర సన్నివేశం,
శాంతియుతమైన మీ ప్రసంగ నైపుణ్యం
నేటి వక్తలకు అనుసరణీయం,
సమాజసేవ ద్వారా
సువార్త ప్రకటనా విధానమే
మీ నినాదం,
కళా రంగానికి మీ సేవలు
చిరస్మరణీయం,
క్రమశిక్షణకు కష్టపడటానికి
మీరే మాకు ఆదర్శం,
సోమరితనానికి మీకు
బద్ధ విరోధం,
మీ శ్రమను కొనియాడుతున్నప్పుడు
ఇంకెంత కాలం అరోరా!
రెండు మూడు సంవత్సరాలేగా!
అని అప్పుడు పలికిన మాటలు
సాధారణంగానే నా చెవులకు వినపడినా
ఇప్పుడో ప్రత్యేక భావంతో
నా గుండెల్లో ప్రతిధ్వనిస్తుంది,
అర్ధమయ్యే భాషలోనే
అమరలోక వార్తను
అందరికి అందచేయగలమనే
మీ ఆలోచన ఆమోగ్యదాయకం,
మీ ఇంటినున్న గ్రంథాలన్నీ
మిమ్మును బాగా చదివాయి,
ఇప్పుడు అవే మిమ్మును గూర్చి
మాకు బోధిస్తాయి,
మీ నిదానపు అడుగులు
ఆంధ్ర క్రైస్తవ కవులకు
మార్గదర్శక బాటలు,
సరే జయకుమార్ గారూ!
మీరు ఎక్కడికి వెళ్లారో మాకు తెలుసు
మేమూ అక్కడికి రావాలని తెలుసు
అప్పటి వరకూ...
మా మనస్సు లోతుల్లోనికి దూరిన
అనుబంధపు జ్ఞాపకాలను
గుర్తు చేసుకుంటాం గురువుగారూ....

– అరోర, కాకినాడ

హోటల్లో జ్ఞాపకార్థ కూడిక...!




ఎఎంజి డైరెక్టర్ డా.ఎ.కె.మహంతి, రెవ.వి.కుమార్‌దాస్, రెవ.విల్సన్‌బాబు తదితరులు



**అక్టోబర్ 2, విశాఖపట్నం :** ఎఎంజి సంస్థ తరపున క్రైస్తవ పాఠకలోకానికి పరిచయమైన 'ప్రసంగ సహకారి' మంత్లీ మ్యాగజైన్ ఎడిటర్ డా.ఎ.జయకుమార్రావు 2వ, తేదీన కన్నుమూశారు. ఎఎంజి సంస్థ తరపున వీరెన్నో కార్యక్రమాలు నిర్వహించేవారు. క్రైస్తవానికి సంబంధించిన పుస్తకాల రచయిత కూడాను. అలాగే సరళమైన తెలుగుభాష క్రైస్తవానికి అలవాటు చేయాలని పరితపించేవారు. డా.ఎన్.జయకుర్రావు ఇక లేరని తెలిసి విశాఖ తదితర జిల్లాల్లో ఆయన్నెరిగినవారు దిగ్భ్రాంతికి గురయ్యారు. మరణించేలోపు ఎన్నో కార్యక్రమాలు చేయాలన్న ఆశ కలిగి ఉండేవారు. అందులో భాగంగా – ప్రతియేటా సెప్టెంబరు నెలలో రెవ.పురుషోత్తమ చౌదరి జ్ఞాపకార్థంగా సాహిత్య కార్యక్రమాలను విశాఖలో ఘనంగా నిర్వహించేవారు. అందుకెన్నో ప్రయాసలూ పడేవారు. అయినా కార్యక్రమాన్ని జరిగించేందుకు వెనుకంజ వేసేవారు కాదు.


హోలీ బైబిలును 4 భాషల్లో తర్జుమా చేయాలని సంకల్పించారు. భాష సరళంగా ఉండాలని ప్రతివిధమైన జాగ్రత్తలూ తీసుకునేవారు. ఇప్పుడాయన లేరు కాబట్టి వాటి బాధ్యత ఎవరు తీసుకుంటారో చూడాల్సి ఉంది. అలాగే ఇకపై 'ప్రసంగ సహకారి' మంత్లి మ్యాగజైన్ వస్తుందా లేదాయన్న మీమాంశ క్రైస్తవలోకంలో నెలకొంది. తానున్నా లేకున్నా తాను తలపెట్టిన కార్యక్రమాలన్నీ ఎఎంజి డైరెక్టర్ రెవ.డా.అరుణ్ కుమార్ కె.మహంతి నెరవేరుస్తారని, ఆయన సమర్థులని డా.జయకుమార్రావు భావించేవారట. ఇది ఆయన సన్నిహితులైన పలువురిలో జరుగుతున్న చర్చ. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!



పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? పరిశుద్ధ గ్రంథంలో – "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం **– బ్రదర్ వైకెయార్**

# విశ్వాసుల ప్రార్థనలు తోడుగా ఉంటాయి



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

దేవుని కోసం నిలబడినవాడు ఒక్కడే అయినా అతడు మహా సైన్యంతో సమానం. మన పోరాటం దేవునికోసమే అయితే మనం ఎంతమంది ఉన్నామన్నది ప్రాధాన్యతలేని విషయం. కర్మెలు పర్వతం మీద విశ్వాస యాగం చేసి నిజమైన దేవుడు ఎవరో రుజువు చేసిన ఏలియా ప్రవక్త విషయంలో అదే జరిగింది. ప్రజలంతా బయలు దేవతను పూజిస్తూ నిజదేవుణ్ణి మర్చిపోయిన నేపథ్యంలో, అనూహ్యంగా, లోకపు పోకడలకు విరుద్ధంగా, ఏలియా ఒక్కడే దేవుని కోసం నిలబడ్డాడు, దేవుని నామానికి మహిమను తీసుకువచ్చాడు. అయితే ఇంతటి ఘనవిజయం తరువాత కూడా ఏలియా తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనయ్యాడు. దేవుని కోసం రోషంతో పోరాడి నిలిచే విషయంలో ఇశ్రాయేలు దేశమంతటిలో తాను ఒంటరివాడినయ్యానని వాపోయాడు (1 రాజులు 19:10,14) అయితే అది నిజంకాదని, బయలు అనే అన్య దేవునికి మొక్కని ఇశ్రాయేలీయులు ఇంకా ఏడువేలమంది తనకు ఉన్నారని దేవుడు అతనికి బయల్పర్చి ఓదార్చాడు (1రాజులు 19:18). అంటే కర్మేలు పర్వతం మీద విశ్వాసయాగం చేసిన ఏలియా ప్రవక్త విజయం వెనుక ఏడువేలమంది రహస్య విశ్వాసుల ప్రార్థనలున్నాయన్నమాట!

అప్పుడూ ఇప్పుడూ కూడా ముమ్మాటికి అది నిజం. దేవుని కోసం ఒకరో, ఇద్దరో పోరాడుతూ ఉంటే, బహిరంగంగా బయటికి రాలేని అనేక వేలమంది విశ్వాసుల ప్రార్థనలు వారికి తోడుగా ఉంటాయి. ఇది ప్రభువు కార్యాలు చేసేవారు అనుభవించే ఆశీర్వాదం. దేవుని కార్యాలు కండబలంతో, సంఖ్యాబలంతో, లోక సంబంధమైన ఆయుధాలతో జరగవన్నది బైబిలు, చరిత్ర చెప్పే సత్యం. చరిత్రలో ప్రతి సంస్కరణ ఉద్యమం కూడా సాతాను శక్తుల నుంచి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొన్నది. అయితే అంతిమ విజయం మాత్రం ప్రభువు బిడ్డలదే అవుతుంది.

సంస్కరణ అనేది నిరంతర ప్రక్రియ. ప్రభువు కోరుకున్న రూపం ప్రతి విశ్వాసిలోనూ ఏర్పడే వరకూ అది సాగుతూనే ఉంటుంది. అందుకే క్రీస్తు ఆత్మీయ ముఖ కవళికలు మనలో స్పష్టంగా ఏర్పడే వరకూ ఈ సంస్కరణ ఉద్యమం సాగుతూనే ఉంటుంది. ఆ ఉద్యమ క్రమంలో ప్రతి విశ్వాసి బయలు దేవుళ్ళను సవాలు చేయాలి. ఒంటరితనాన్ని ఎదుర్కొనాలి. తాత్కాలిక అపజమాలను చవిచూడాలి. అప్పుడప్పుడూ నిరాశానిస్పృహలకూలోను కావాలి. ఇదంతా విశ్వాసి విజయపథంలో అంతర్భాగం. అయితే రహస్య విశ్వాసుల ప్రార్థనలు ఆ విశ్వాసికి ఎప్పుడూ తోడుగా ఉంటాయి. ప్రభువు అండదండలు ఎప్పుడూ వెన్నంటి ఉంటాయి. మనల్ని లోకం ఎంత గొప్పగా అంచనా వేస్తున్నది? అన్నది మన పరిచర్యకు గీటురాయి కాదు. మన పరిచర్య ప్రభువు నామానికి ఎంత మహిమను తీసుకువస్తోంది అన్నదే ప్రధానమైన అంశం.

# సేవకు సర్టిఫికెట్లే అవసరమా?!

ఏదైనా ఓ విషయాన్ని కూలంకషంగా తెల్సుకోవాలన్న 'ఆసక్తి' విశ్వాసుల్లోనే కాదుగాని కాపర్లలోను ఉండాలని హితవు పలుకుతున్నారు వాక్య ప్రేమికులు. ఇది లోపించిన అనేకమంది ఎందుకూ పనికిరాని 'సర్టిఫికెట్లు' సంపాదించుకునేందుకు, తద్వారా తామో 'పండితులమన్న' భ్రమలో బ్రతికేందుకే ప్రయాసపడుతున్నారని అట్టి కోవకు చెందిన వారందరూ ధౌర్భాగ్యులే అంటున్నారు వాక్యాసక్తి పరులు. వారు భోజనాలకు, నెల నెల ఇచ్చే 'చిల్లర' కోసం వాక్యాన్ని నేర్చుకుంటున్నా, ఇతరులతో మాత్రం అది చెప్పక దాన్ని దాచిపెట్టి వాక్యంమీద ప్రేమతో నేర్చుకుంటున్నవారిగా భ్రమ పర్చజూస్తారనీ చెబుతున్నారు. సర్టిఫికెట్లుంటేనే దేవుడు వాడుకోరు. క్రైస్తవులైనవారందరూ 'మహోన్నతుని విద్య' నెరగాలి. అందుకనుకూలంగా జీవించాలి. తగు విధంగా 'మనకున్నంతలోనే' ఇతరులకు సహాయసహకారాలందించాలి. అందుకు 'కుటుంబమంతా' శ్రమించాలి. ఇట్టి సాక్ష్యం కలిగుండాలి. తాముంటున్న వీధిలోనే అల్లరిపాలైన కుటుంబాలు దైవోగ్రతను మరింతగా తమపైకి తెచ్చుకొని నాశనమవుతాయేగాని, దేవున్ని ఎంత మాత్రము మహిమపరచలేవని వాక్యంలో పట్టున్న వారేగాక విశ్వాసులూ చెప్పుకుంటున్నారు. 'భోజనాల'కోసం, 'చిల్లర డబ్బుల'కోసం పరిశుద్ధ గ్రంథం నేర్చుకున్నట్లు, సువార్తచేస్తున్నట్లు ఇతరులకు తెలిసిన తరువాత లోకానికి వారు చెప్పే సాక్ష్యలు ఏం చెల్లుతాయి? సిగ్గు లేకుండా చెబితే వారున్న వీధిలో ఉన్నవారెలా నవ్వుకుంటారో తెలిసిందే! అట్టి బుద్ధిహీనుల ప్రవర్తనలవల్ల ప్రభువు నామం దూషించబడదాయని వాక్యాన్నిబట్టి హెచ్చరిస్తూ ప్రశ్నించేవారెందరో! మన బ్రతుకులను గురించి మనం చేసే 'క్రియలే' చెబుతాయి. క్రియలులేని 'విశ్వాసం' ఎవరిపై? ఎందుకు? మనం కుటుంబంతో సహా క్రీస్తుకు సాక్షులంగా జీవిస్తే ఆ సాక్ష్యాన్నిబట్టి మనకోసం ఓనాడు మన చుట్టు ప్రక్కలనున్నవారేగాక, మన వీధి, ఊరు మాట్లాడుతుంది. తద్వారానే దేవునికి మహిమ. అట్టి వారిని గురించి 'దేవుడే సాక్ష్యమిస్తారు'. ఆ సాక్ష్యం మనమున్న చోటనుంచి ఎంతదూరం వెళ్తుందో.. మ్రోగుతుందో మనం చెప్పలేము. కనీసం ఊహించనూలేము. అట్టి దేవున్ని ఆయనిచ్చిన వాక్యం ద్వారా దినదినం ఎరుగుతున్న విధానాన్ని బట్టి, ఆ ఎరిగిందాన్ని 'క్రైస్తవనాడు', పాఠకులైన మీరు మరియు మా కుటుంబీకుల ద్వారా మరనేకులకు తెలిపే 'భాగ్యాన్నిచ్చిన' ఆయన కృపను బట్టి ఆ 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా.

**- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

# లోకాశలవైపు దృష్టి

రక్షింపబడి విశ్వాసులుగా పిలువబడుతున్నాము. అయితే మన దృష్టి ఎటువైపునకున్నదో మనల్ని మనము స్వపరీక్ష చేసుకోవాలి. మన దృష్టి సర్వశక్తిగల దేవుని తట్టు ఉన్నదా? లేకుంటే లోకము తట్టు ఉన్నదా? విశ్వాసుల దృష్టి ఎప్పుడూ విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసువైపునకే ఉండాలి. దావీదు భక్తుడైతే కొండల తట్టు నా కన్నులెత్తుచున్నాను, నాకు సహాయము ఎక్కడ నుండి వస్తుంది? భూమ్యాకాశములను సృజించిన యెహోవా వలననే నాకు సహాయము కలుగుతుందని అంటున్నాడు (కీర్తన 121:1,2). ప్రతి విశ్వాసి ఇట్టి నిరీక్షణ కలగియుండాలి. ఈ లోకరీతిగా ఉన్నతమైన పదవులలో ఉన్నవారిని నీకు సహాయకులుగా చేసికుంటున్నావా? మనుష్యుల సహాయము వ్యర్థము. నీకు సహాయం భూమ్యాకాశములను సృజించిన సర్వ సృష్టికర్తయైన యెహోవా వలననే కలుగుతుంది. అందుకే ఆయనయందే నీ దృష్టి నిలపాలి. ఆయన తట్టే నీ కన్నులెత్తాలి.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

**ఆకాశమందు ఆసీనుడైనవాడా, నీ తట్టు నా కన్నులెత్తుచున్నాను** - కీర్తన 123:1 అని కీర్తనకారుడంటున్నాడు.

కన్నుల ద్వారానే పాపము నీ హృదయంలోకి ప్రవేశిస్తుంది. దేహమునకు దీపము, కన్నే గనుక నీ కన్నులు వెలుగుమయమైతే నీ దేహమంతా వెలుగుమయమై ఉంటుంది.

**దేహమునకు దీపము కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండినయెడల నీ దేహమంతయు వెలుగు మయమైయుండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటిమయమై యుండును; నీలోనున్న వెలుగు చీకటియై యుండినయెడల ఆ చీకటి యెంతో గొప్పది.**

- మత్తయి 6:22,23

నీ కన్ను ఎప్పుడూ తేటగా ఉండాలి. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటిమయమై ఉంటుంది. హవ్వ కన్నులకు దేవుడు తినవద్దన్న పండు అందమైనదిగా, రమ్యమైనదిగా కనబడింది. ఆమె దానిని తినడమే కాకుండ తన భర్తకు కూడ తినిపించింది. పాపాంధకారం కన్నుల ద్వారా ప్రవేశించి దేవుని మాటకవిధేయులై శిక్ష పొందారు.

**స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడ తినెను.**

- ఆది.కాం. 3:6

పరిశుద్ధ గ్రంథములో కొందరు దేవుని మీద నుండి దృష్టిని మరల్చుకొని ఏ విధముగా పాపము చేసారో వాక్యములో నుండి ధ్యానించుకుందాము.

## 1. దావీదు - పైనుండి క్రిందకు చూసాడు.

2వ సమూయేలు 11వ అధ్యాయములో చూసినట్లయితే యుద్ధమునకు వెళ్లవలసిన దావీదు యుద్ధమునకు వెళ్లకుండ చల్లగాలికి మిద్దెమీద తిరుగుతు క్రిందకు చూసి అందమైన స్త్రీని చూచి మోహిస్తాడు. ఆకాశము తట్టు కన్నులెత్తుచున్నాననే భక్తుడు క్రిందకు చూసాడు. ఆ క్షణములోనే అతని కన్నులద్వారా పాపము అతని హృదయములోకి ప్రవేశించి అతడు చేయరాని హేయ కార్యములు చేసాడు. ఆ స్త్రీతో వ్యభిచరించాడు. ఆమె భర్తను హత్యగావించాడు. కాబట్టి నీ కన్నులు అటు ఇటు చూడక, సూటిగా చూడాలి. నీ దృష్టి దేవునిమీదే ఉండాలి. లేకుంటే పాపము నీ కన్నుల ద్వారా ప్రవేశించి నిన్ను పతనము చేస్తుంది. ఒక విశ్వాసిగా దేనిని చూడాలో దేనిని చూడకూడదో తెలుసుకోవాలి.

**నీ కన్నులు ఇటు అటు చూడక సరిగాను నీ కనురెప్పలు నీ ముందర సూటిగాను చూడవలెను** - సామెత 4:25

## 2. పేతురు ప్రక్కకు చూసాడు :

యేసుప్రభువు నీళ్లమీద నడవడము చూచిన పేతురు, ప్రభువా, నీవే అయితే నేను కూడ నీళ్లమీద నడుస్తానంటాడు. ప్రభువు రమ్మనగానే ప్రభువు తట్టుచూసినంత సేపు నీళ్లమీద నడవగలిగాడు. కాని ఎప్పుడయితే పేతురు దృష్టి యేసుప్రభువు మీద నుండి తొలగి ప్రక్కకు చూసాడో గాలిని చూచి భయపడి మునిగిపోసాగాడు (మత్తయి 14:30). నీ దృష్టి దేవుని మీద నుండి తొలగిపోతే నీకు ప్రమాదము గనుక ఎప్పుడూ నీవు విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసువైపే చూస్తు జీవితమనే పందెపురంగములో, ఓపికతో పరుగెత్తాలి. పరుగు పందెములో పరుగెత్తేవారు అటు ఇటూ చూడక సూటిగా గురివైపుకే చూస్తారు. వారి దృష్టియంతా గురిమీద నిలిపినప్పుడే విజయము సాధిస్తారు. అలాగే విశ్వాసులు శ్రమలు, సమస్యల తట్టు చూడకుండ యేసువైపే చూడాలి. మిరుమిట్లుగొలిపే లోకము రంగురంగులుగా కనపడి నీ దృష్టిని ఆకర్షించి నీ గమ్యమును చెదరగొట్టి దేవుని నుండి నిన్ను వేరుచేస్తుంది. లోకము నిన్ను పాపమునకు ప్రేరేపిస్తుంది. లోకాశ, నేత్రాశ జీవపుడంబము గతించిపోతాయి. కాని దేవుని చిత్తము జరిగించేవాడు నిరంతరము నిలుస్తాడు. కాబట్టి నీ లక్ష్యము, దృష్టి యేసుమీదే ఉంచాలి.

**మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును ప్రధానయాజకుడునైన యేసుమీద లక్ష్యముంచుడి".**

- హెబ్రీ 3:1

నీవు నీ సమస్యలను పరిహరించే ప్రభువు మీదనే నీ దృష్టిని నిలపాలి.

లోతుభార్య వెనుకకు చూసి ఉప్పుస్తంభముయింది (ఆదికాం. 19:16). సొదొమ గమొఱ్ఱ పట్టణములలో పాపమధికమయినప్పుడు దేవుడు అగ్నిగంధకములతో ఆ పట్టణము నాశనము చేయనుద్దేశించి అబ్రాహాము సహోదరుడైన లోతును అతని కుటుంబమును తప్పిస్తాడు. వెనుకకు చూడకుండ ముందుకు పోవాలని దూతలు చెప్పినప్పుడు లోతుభార్య వెనుక తిరిగి చూసి ఉప్పుస్తంభమయిపోయింది. తాను విడచివస్తున్న బంగారము, ప్రశస్తవస్త్రములు, ఇల్లు, వాకిలి, వస్తుసామాగ్రి మీద ఆశపెట్టుకొని లోకాశతో దేవుని మాటకు అవిధేయురాలై ఉప్పుస్తంభముగా మారిపోయింది.

**సహోదరులారా, నేనిదివరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను.** -ఫిలిప్పీ 3:13,14

రక్షింపబడిన విశ్వాసి వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకే వేగిరపడుతు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందుటకు గురియొద్దకే పరుగెత్తాలని పౌలు భక్తుడంటున్నాడు. ఎవడైనను క్రీస్తునందున్న యెడల వారు నూతన సృష్టి, పాతవి గతించిపోవాలి. సమస్తమును నూతనముగా మార్చబడాలి.

**వ్యర్థమైన వాటిని చూడకుండ నా కన్నులు త్రిప్పి వేయుము నీ మార్గములలో నడుచుకొనుటకు నన్ను బ్రదికింపుము.** - కీర్తన 119:37

**నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము** - కీర్తన 119:18

వ్యర్థమైనవాటిని చూడకుండ నా కన్నులు త్రిప్పివేయుమని ప్రార్థించాలి. ధర్మశాస్త్రములోని ఆశ్చర్యకరమైన సంగతులు చూచునట్లు (కన్నులు) మనోనేత్రములు తెరువుమని ప్రార్థించాలి.

కొందరు ఎప్పుడు ఇతరులలోని తప్పులనే చూస్తుంటారు. అట్టివారు దేవుని కయిష్టులు. **'నీకంటిలో దూలముండగా, నీవు నీ సహోదరుని చూచి - నీ కంటిలోనున్న నలుసును తీసివేయనిమ్మని చెప్పనేల?'** - మత్తయి 7:4 అని యేసుప్రభువు బోధిస్తున్నాడు. ఇతరులను వ్రేలెత్తి చూపేముందు మనము సరిగ్గా ఉన్నామా అని స్వపరీక్ష చేసుకోవాలి. రాత్రివేళ నీవు పండుకొనక ముందు దినమంతా నీవు చేసిన కార్యములు జ్ఞాపకము చేసికొని దేవుని ప్రీతికరముగా ఉన్నావో లేక దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపెట్టావేమో అని నిన్ను నీవు పరీక్షించుకోవాలి. మీరు తీర్పు తీర్చకుడి అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు.

**నీతిని అనుసరించి నడచుచు యథార్థముగా మాటలాడుచు నిర్బంధనవలన వచ్చు లాభమును ఉపేక్షించుచు లంచము పుచ్చుకొనకుండ తన చేతులను మలుపుకొని హత్యయను మాట వినకుండ చెవులు మూసికొని చెడుతనము చూడకుండ కన్నులు మూసికొనువాడు ఉన్నత స్థలమున నివసించును. పర్వతములలోని శిలలు అతనికి కోటయగును తప్పక అతనికి ఆహారము దొరకును అతని నీళ్లు అతనికి శాశ్వతముగా ఉండును. అలంకరింపబడిన రాజును నీవు కన్నులారా చూచెదవు.** - యెషయా 33:15-17

చెడు వినకుండ, చెబు చేయకుండ, చెడు చూడకుండ నీ కన్నులను మూసికొని దేవుని తట్టు చూచినప్పుడు దేవుడు నిన్ను ఆశీర్వదించి ఉన్నత స్థాయిలోనికి తీసుకొని వస్తాడు. నీకు ఆహారము తప్పక లభిస్తుంది. నీకు నీళ్లు శాశ్వతముగా ఉంటాయి. పర్వతములోని శిలలు నీకు కోటగా ఉంటాయి అంటే ప్రభువే నీకు ఆశ్రయమైయుండి నిన్ను రక్షిస్తాడు. అలంకరింపబడిన రాజుని అంటే యేసుప్రభువుని కన్నులారా చూస్తావు.

**నా నాలుకతో పాపము చేయకుండునట్లు నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును.** - కీర్తన 39:1

నీ మార్గములను జాగ్రత్తగా చూచుకోవాలి. నిన్ను రక్షించి నీ విశ్వాసమునకు కర్తగా ఉన్న యేసుమీదే నీ దృష్టి నిలపాలి. అప్పుడు నీవు తొట్రిల్లవు. నీ విశ్వాసయాత్రలో అది అంతముగా; మొదటివాడు కడపటివాడుగా ఆయనే ఉండి నీ గమ్యస్థానమునకు చేరుస్తాడు. మరణము వరకు సదాకాలము నీకు తోడైయుండి నిన్ను నడిపిస్తాడు. గనుక నీ దృష్టి అటు ఇటు మరల్చకుండ దేవుని మీదే కేంద్రీకరించాలి.

**భూదిగంతముల నివాసులారా, నావైపు చూచి రక్షణ పొందుడి. దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు. - నా యెదుట ప్రతి మోకాలు వంగుననియు ప్రతి నాలుకయు నాతోడని ప్రమాణము చేయుననియు నేను నా పేరట ప్రమాణము చేసియున్నాను. నీతిగల నా నోటి మాట బయలుదేరియున్నది అది వ్యర్థము కానేరదు.**

- యెషయా 45:22,23

విశ్వాసివైన నీ దృష్టి సమస్యలు, రోగము, ఇరుకు, ఇబ్బందులవైపుకాక దేవునిపై నీ దృష్టి నిలిపి రక్షణ పొందాలి.

**పేతురును యోహానును దేవాలయములో ప్రవేశింపబోవునప్పుడు వాడు చూచి భిక్షమడుగగా పేతురును యోహానును వానిని తేరిచూచి - మాతట్టు చూడుమనిరి. వాడు వారియొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను. అంతట పేతురు - వెండి, బంగారములు నాయొద్ద లేవు గాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను; నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను; వెంటనే వాని పాదములును చీలమండలును బలముపొందెను. వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను;**

- అపొ.కా. 3:3-8

పేతురు యోహానులు మాతట్టు తేరి చూడుమని చెప్పారు. పౌలుభక్తుడు - నేను క్రీస్తును పోలి నడుచుకుంటున్నాను. గనుక మీరు నన్ను పోలి నడుచుకోమని ధైర్యముగా చెబుతున్నాడు. సేవకులు కాపరులు ఈనాడు ఈ విధముగా చెప్పగలుగుతున్నారా? సేవకులు శక్తివంతమైన పరిచర్య జరిగిస్తు విశ్వాసులకు మాదిరిగా ఉండాలి. నజరేయుడైన యేసునామములో లేచి నడువుమనగానే కుంటివాడు దిగ్గున లేచి నడిచాడు. యేసువైపు మన దృష్టి నిలిపినప్పుడు కొలతలేని పరిశుద్ధాత్మ శక్తితో నింపబడుతాము అప్పుడు నీ మాటలో చూపులో శక్తి ఉంటుంది.

**మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్నవాటిమీదనే గాని భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి; ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది.** - కొలస్సీ 3:1-3

క్రీస్తుతో కూడ లేపబడినవారమైతే పైనున్న వాటినే వెదకాలి. భూసంబంధమైన వాటియందు మనస్సు పెట్టకూడదు. నీ సమస్యలలో నీ కన్నులు దేవుని తట్టే చూడాలి. మనుష్యులను ఆశ్రయించవద్దు. తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్ కొరకు దేవుని తట్టు చూడాలి. భర్తను కోల్పోయిన విధవరాండ్రు దేవునిమీదే దృష్టి నిలపాలి. తండ్రిలేని వారికి విధవరాండ్రకు దేవుడే సహాయకుడిగా ఉంటాడు. నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు. సైన్యములకు అధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు. అబ్రాహాము చేత విడువబడిన హాగరు ఒంటరిదై దిక్కులేనిదిగా అటు ఇటూ తిరుగుతుంది. బాలుడైన ఇష్మాయేలు ఏడుస్తుండగా ఈ చిన్నవాని మొఱ్ఱ నేను చూడలేనని హాగరు ఎలుగెత్తి దేవునికి మొఱ్ఱపెట్టినప్పుడు దేవుని దూత ప్రత్యక్షమై నీళ్ల ఊటను చూపిస్తాడు. అబ్రాహాము ఒకతిత్తి నీళ్లిచ్చాడు. కాని దేవుడు నీళ్ల ఊటనే చూపించాడు. మనుష్యుల సహాయం పరిమితమైనది గాని దేవుని శక్తి సహాయములు అపరిమితమైనవి. ఇష్మాయేలు దాహమునకై అల్లాడుతున్నప్పుడు దేవుడు వారికి ఆశ్రయమై వారిని రక్షించాడు. మనుష్యులను నమ్ముకొనుట కంటే రాజులను నమ్ముకొనుట కంటే యెహోవా నాశ్రయించు నరుడు ధన్యుడు. నీ దృష్టి దేవుని మీద నిలిపితే నీకెన్నడును సిగ్గు అవమానము కలుగదు.

**వారు ఆయనతట్టు చూడగా వారికి వెలుగు కలిగెను వారి ముఖము లెన్నడును లజ్జింపకపోవును.** - కీర్తన 34:5

**ఆయన దిక్కులేని దరిద్రుల ప్రార్థన నిరాకరింపక వారి ప్రార్థనవైపు తిరిగియున్నాడు** - కీర్తన 102:17

నీవు సమస్యలలో కలవరపడకుండ దేవునిపై నీ దృష్టి నిలపాలి. ఆకాశం తట్టు తేరిచూడాలి. అప్పుడు సంకుచితమైన నీ మనస్సు, తలంపులు విశాలమవుతాయి. ప్రభువెంత గొప్పవాడో ధ్యానించినప్పుడు నీ సమస్యలు ఆయన ముందు చాలా చిన్నవిగా ఉంటాయి. మనుష్యుల నాశ్రయిస్తే మధ్యలోనే వదిలి వెళ్తారు. ఎందుకంటే వారి ప్రేమ వారి వనరులు, శక్తి పరిమితమైనవి. కాబట్టి అపరిమితమైన శక్తి సామర్థ్యములు కలిగి, సమస్తమును ధారాళముగా అనుగ్రహించే సర్వశక్తిగల దేవునినే ఆశ్రయించాలి. ఆయన తన చేతి పనియంతటి మీద మనకు అధికారమిచ్చాడు. యేసుప్రభువు అద్భుతములను చేయుటకు ముందు ఆకాశము తట్టు కన్నులెత్తి కృతజ్ఞతా స్తుతులు చెల్లించాడు. ఐదు రొట్టెలు రెండు చేపలు ఐదువేల మందికి ఆహారముగా పంచిన తరువాత పన్నెండుగంపలు మిగిలిపోయాయి. దేవుని మీద దృష్టి నిలిపినప్పుడు పొంగిపొర్లే రీతిలో దేవుడు నిన్ను ఆశీర్వదించగలడు.

**నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?** - కీర్తన 8:3,4

ఆకాశము, సూర్యచంద్ర నక్షత్రతములను చూచినప్పుడు వాటన్నిటిని సృజించిన గొప్ప దేవుడు మానవుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? అయినను దేవుడు మానవుని జ్ఞాపకము చేసికుంటున్నాడు, దర్శిస్తున్నాడు. దేవునికి స్తోత్రం!

**సముద్రమార్గములలో సంచరించువాటినన్నిటిని వాని పాదములక్రింద నీవు ఉంచియున్నావు. యెహోవా మా ప్రభువా, భూమియందంతట నీ నామము ఎంత ప్రభావముగలది!** - కీర్తన 8:8,9

కీర్తనకారుడు దేవుని నామప్రభావమును కొనియాడుతున్నాడు. గొప్ప సృష్టికర్త మానవుని జ్ఞాపకము చేసికుంటున్నాడు. చూడుము నాయరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నానని అంటున్నాడు. కాబట్టి విశ్వాసి దేనికీ భయపడక సర్వసృష్టికర్తయైన దేవుని మీదే దృష్టి నిలపాలి.

**నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చియున్నావు.**

- కీర్తన 8:6

దేవుడు తన చేతి పనులన్నిటి మీద మనకు అధికారమిచ్చాడు; సమస్తమును మన పాదముల క్రింద ఉంచియున్నాడు. మనలను జ్ఞాపకము చేసికుంటూ మనలను దర్శిస్తున్నాడు. కాబట్టి లోకాశలను విడిచి దేవునినే ఆశ్రయించాలి. దేవుని కంటే ఎక్కువగా దేనినీ ప్రేమించకుడదు. పరిశుద్ధ గ్రంథములో దేవునిమీద నుండి దృష్టి తొలగించుకొని కొందరు శాపగ్రస్తులయ్యారు. ఆకాను బంగారము, షీనారు వస్త్రముల తట్టుచూసి వాటిని ఆశ్రయించి రాళ్లతో రువ్వి చంపబడ్డాడు. గేహాజీ నయమాను తెచ్చిన బహుమానముల తట్టుచూసి కుష్ఠరోగము తెచ్చుకున్నాడు. యేసుప్రభువు శిష్యుడైన యూదా ప్రభువుయొక్క మహిమ కార్యములను చూడకుండ డబ్బు సంచి వైపు చూసాడు. 30 వెండి నాణెములకు ఆశపడి ప్రభువునే అమ్ముకున్నాడు. భ్రష్టుడయిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. వాక్యము ధ్యానిస్తున్న నీవు నీ దృష్టి దేనిపై నిలుపుతున్నావు? వ్యర్థమైనవాటిని ఆశ్రయిస్తున్నావా? జీవముగల దేవుని విడచిపోవునట్టి దుష్టహృదయము నీలోనుండకుండ జాగ్రత్తగా చూచుకోవాలి. నీ ప్రతి స్థితిలో దేవునినే ఆశ్రయించాలి. దేవుని తట్టు చూసేవారికి ఏనాడు సిగ్గు అవమానము కలుగదు. నీ దృష్టి దేవునిమీదే కేంద్రీకరించాలి. నీ నిందకు ప్రతిగా రెట్టింపు ఘనతనిచ్చి నిన్ను ఆశీర్వదిస్తాడు.

విశాఖలో జరిగిన హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్ వారి

# ప్రవచన ప్రభురాకడ సభలు

అందుకు సంబంధించిన చిత్రాలు...!



మొదటి దినాన కార్యక్రమాన్ని నడిపించిన బిషప్ ఎం.మోహనరావు (విశాఖ)



ప్రసంగిస్తున్న పాస్టర్ ఐజక్ జె.షా, తర్జుమా చేస్తున్న రెవ.డా.సువార్తరాజు



నిర్వాహకులు రెవ.డా.బి.జాన్ సుధాకర్



క్రీ.శ.2010లో ప్రభువునందు నిద్రించిన రెవ.డా.జార్జిరాజు బాప్తిస్మం తీసుకున్న రోజును గుర్తుచేస్తు ప్రతీయేటా 'ప్రవచన ప్రభురాకడ సభలు' జరుపుతున్నారు వారి కుమార్తె మెర్సీజాన్ మరియు అల్లు డా.బి.జాన్ సుధాకర్ దంపతులు.



ప్రసంగీకులు రెవ.డా.డేవిడ్ రాయి




సభల్లో పాల్గొన్న ఉత్తరాంధ్ర జిల్లాల సేవకులు, విశ్వాసులు

# విమోచన పండుగలు (రక్షణ సభలు)

**విశాఖపట్నం :** బెతెస్థా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ పరమానందం కుటుంబీకులు ప్రతీయేటా నిర్వహించే 'విమోచన పండుగలు (రక్షణ సభలు)' ఈ యేడాదీ సెప్టెంబర్ 26 నుంచి 30 వరకు జరిగాయి. ఉత్తరాంధ్ర జిల్లాలనుంచే గాక ఒడిస్సా, ఛత్తీస్‌గడ్, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి అనేకమంది సేవకులు, విశ్వాసులు ఈ సభల్లో పాల్గొన్నారు. అందుకు సంబంధించిన చిత్రాలే ఇవి.




తన సహోదరిని సేవకు అభిషేకిస్తున్న పాస్టర్ పరమానందం మరియు ఇతర సేవకులు



నూతనంగా బాప్తిస్మం తీసుకుంటున్నవారితో వారి కుటుంబీకులు, సేవకులు





సభల్లో రక్షణానుభవం పొందిన విశ్వాసులకు బాప్తిస్మం ఇస్తున్న పాస్టర్ పరమానందం

LIVING WORD
Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com



Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL

# పాఠకులకో సదవకాశం..
# మీరే రచయితలు!

దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే హోలీ బైబిలుపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.